# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 12 ఆగస్టు 2025 | పేజీలు 8


ఫాక్స్‌సాగర్ చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణం..




# చెరువుల ఆక్రమణలపై...
# చర్యలెప్పుడు..?

- మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే తనయుడి కబ్జా వ్యవహారంపై కలెక్టర్‌కి ఫిర్యాదు..
- ఫాక్స్‌సాగర్ చెరువు ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్‌లో వక్రమార్గంలో అక్రమ అనుమతులు..
- సైట్‌మ్యాప్‌లో చారిత్రక చెరువును నాలాగా చూపించి అనుమతులు పొందారు..
- సర్వే నెంబర్ 151, 179లో కోఆర్డినేట్స్ "ఎ-61 నుండి ఎ-64" వద్ద 3800 గజాలు కబ్జా..
- గాగిల్లపూర్ ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ కన్‌స్ట్రక్షన్‌లో ఉస్మాన్‌కుంటలో,8 అక్రమ విల్లాలు..
- గాగిల్లాపూర్ 214 లో రూ.50 కోట్లు విలువైన ప్రభుత్వ భూమి కబ్జా..
- కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్..

## కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు..



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు..



-2లో

గాగిల్లాపూర్ ప్రణీత్ ప్రణవ్ వెంచర్‌లో ఆక్రమణకి గురైన ఉస్మాన్‌కుంట..

# ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లడం లేదు?

**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ పార్టీ బీసీలను వంచించాలని చూస్తోందని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. జాగృతి, యూపీఎఫ్, బీసీ నేతలతో సోమవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు. కలిసి వచ్చే అన్ని వర్గాలతో ముందుకెళ్తానని తెలిపారు."రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాకే బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్తున్నారు. ఇదే విషయం అసెంబ్లీ ఎన్నికల ముందు ఎందుకు చెప్పలేదు? బీసీల ఓట్లతో గద్దెనెక్కిన

-2 లో



# పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు..
## ఇంటర్నల్ మార్కులపై విద్యాశాఖ నిర్ణయం

హైదరాబాద్ పెన్ పవర్:: పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తామని తెలంగాణ విద్యాశాఖ వెల్లడించింది. 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపింది. పదో తరగతి పరీక్షల్లో 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు.



-2 లో

# చెరువుల ఆక్రమణలపై.. చర్యలెప్పుడు..?



కలెక్టరేట్ ఆవరణలో ఆకుల సతీష్ ఫిర్యాదు..


## గాగిల్లాపూర్ ఉస్మాన్‌కుంట కబ్జాపై చర్యలెప్పుడు..?

గాగిల్లాపూర్‌లోని "ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్" కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న ఎండి ఉస్మాన్‌కుంటను సిఎస్ఆర్ అభివృద్ధి పేరిట చెరువు కబ్జాని కాపాడలని ఫిర్యాదులో పేర్కొన్నారు.. ఉస్మాన్‌కుంట ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ స్థలం ఆక్రమించి, 8 అక్రమ విల్లాల నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆరోపించారు.. సర్వే నెంబర్ 214లో రూ.50 కోట్లు విలువైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణతో 18 విల్లాలు, రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయగా, నామమాత్రపు చర్యలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ (లోకల్‌బాడీస్) రాధిక గుప్తాకి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు సతీష్ తెలిపారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 11:** మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తనయుని,ఫాక్స్‌సాగర్ చెరువు కబ్జాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని..! గాగిల్లాపూర్ ఎం.డి ఉస్మాన్‌కుంట ఆక్రమణతో 8 విల్లాలు..! సర్వే నెంబర్ 2014 ప్రభుత్వ భూమి రెండు ఎకరాలు కబ్జాచేసి,18 డూప్లెక్స్‌ల నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ సోమవారం ఫిర్యాదు చేశారు.. చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారాని, లోకల్‌బాడీ అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తాకు ఆధారాలతో ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు.. అనంతరం మీడియాతో సతీష్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డి సర్వే నెంబర్ 151, 179లో ఫాక్స్‌సాగర్ చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో (ఎ 61 -ఎ64) అక్రమ అనుమతులను రద్దు చయించి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని సతీష్ డిమాండ్ చేశారు.. 1897-99 నాటి బ్రిటిష్ ప్రభుత్వంలో నిర్మితమైన చారిత్రక ఫాక్స్‌సాగర్ చెరువు బహిరంగ కబ్జాలపై తక్షణ చర్యలు చేపట్టాలని



మొక్కుబడిగా ఇరిగేషన్ అధికారులు, ఫాక్స్‌సాగర్ చెరువు ఆక్రమణపై పరిశీలన..







ఉస్మాన్‌కుంటను "ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్‌పార్క్ లేక్‌గా" నామకరణం..

## గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో..!

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులను, అధికారాన్ని అడ్డం పెట్టుకొని మాజీ మంత్రి మల్లారెడ్డి, ప్రణీత్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ అడ్డగోలుగా ప్రభుత్వ భూములు, చెరువులు నాలాలు ఆక్రమించుకొని, వక్రమార్గంలో అక్రమ అనుమతులు పొందారని సతీష్ ఆరోపించారు.. ఈ నిర్మాణాలు చూస్తేనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ఆస్తుల దోపిడికి బహిరంగంగా సహకరించిందని స్పష్టమవుతుంది.. ఈ అక్రమ అనుమతులు, నిర్మాణాలపై దుండిగల్ ఎమ్మార్వోకి, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ..! అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.. తక్షణమే అక్రమ అనుమతులు రద్దు చేయించి, అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహించి, ఆక్రమణలు కూల్చివేయాలని డిమాండ్ చేశారు.. మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డిపై మరియు ప్రణీత్ కన్‌స్ట్రకన్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు తప్పుడు అనుమతుల్లో మరియు నిర్మాణంలో అక్రమార్కులకి సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబరీ ఆంజనేయులు, చందు, శ్రీనివాస్, చంద్ర తదితరులు పాల్గొన్నారు..

## పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు.. ఇంటర్నల్ మార్కులపై విద్యాశాఖ నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా? లేవా? అనే అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూశారు. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది నవంబరులో ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే, ఇటీవల దిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి(%చీజజు=%) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. పాత విధానాన్నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లడం లేదు?

- మొదటి పేజి తరువాయి

తర్వాత వారినే మోసం చేస్తున్నారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామనేది కంటితుడుపు చర్యే. ప్రధాని మోదీ వద్దకు అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లడం లేదు?"అని కవిత ప్రశ్నించారు.



గవర్నర్ సెక్రటరీకి వివరాలు తెలియజేస్తున్న బాలరాజు..

- ఆర్టీఐ కార్యకర్తపై హత్యాయత్నం దాడి ఘటనలో అసలు సూత్రదారుల పేర్లు..!
- 2017లో "మర్డర్ స్కెచ్"లో ఇద్దరు నేతలు
- ప్రైవేటు పాఠశాల అసోసియేషన్..?
- ప్రైవేటు పాఠశాల నిర్వహణపై ఆర్టీఐ సమాచారం కోరిన వాకిటి మధుబాబు..
- అక్రమ పాఠశాల నిర్వాహకులు అంతా కలిసి రౌడీషీటర్ బాలరాజుకు సుపారి..?
- ఆర్టీఐ కార్యకర్తపై రౌడీ షీటర్ బాలరాజు విచక్షణా రహితంగా కత్తితో దాడి,పరార్..
- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు సుపారి ఇచ్చినోళ్ళను తప్పించారని ఆరోపణ..

# హత్యాయత్నం కేసులో నిందితుడి..!

# సంచలన ఆరోపణలు..!

## హత్యకు సుపారి ఇచ్చిన వ్యక్తులపై, తెలంగాణ గవర్నర్‌కి ఫిర్యాదు..


ఫిర్యాదుతో నిందితుడు బాలరాజు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 11:2017లో ఓ ఆర్టీఐ కార్యకర్తపై, హత్యాయత్నం కేసులో..! సుపారి ఇచ్చిన వ్యవహారంలో..! ఇద్దరు రాజకీయ నేతలతో పాటు, ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ సభ్యులు ఉన్నట్లు, సంబంధిత కేసు నిందితుడు బాలరాజు, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కి ఫిర్యాదు అనంతరం, ఓ వీడియో మెస్సేజ్ ద్వారా బట్టబయలు చేశాడు.. నిందితుడు బాలరాజు,గవర్నర్‌కి ఫిర్యాదు విషయంపై తెలిపిన వివరాల ప్రకారం.. 2017లో ఆర్టీఐ కార్యకర్తపై జరిగిన హత్యాయత్నం కేసులో కీలక సూత్రదారులు (సుపారి ఇచ్చినవారు) పేర్లను పోలీసులు నిందితులుగా చేర్చలేదని, కేసుకి సంబంధించిన ప్రధాన నిందితుడి, సంచలన నిర్ణయం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.. సంబంధిత హత్యాయత్నం కేసులో ఎనిమిదేళ్ళకు, నిందితుడు రాష్ట్ర గవర్నర్‌కి ఫిర్యాదు అసలు సూత్రదారులను బట్టబయలు చేశాడు.. నేరాన్ని చేసిన వాళ్ళ కంటే, ప్రేరేపించిన వారికే అధికశిక్ష విధించాలనే నానుడికి అద్దం పట్టే వధంగా, నిందితుడు బాలరాజు గవర్నర్‌కి ఫిర్యాదు హాట్ టాపిక్‌గా మారింది..



గవర్నర్‌కి ఫిర్యాదు అనంతరం రాజ్‌భవన్ ముందు నిందితుడు బాలరాజు...


### సుపారీ సూత్రదారులపై కేసుపై, నిందితుడు గవర్నర్‌కి ఫిర్యాదు..

ఆర్టీఐ కార్యకర్త వాకిటి మధుబాబుపై 2017లో జరిగిన హత్యాయత్నం దాడి వ్యవహారంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే అప్పట్లో తీవ్ర భయభ్రాంతులకు గురిచేసింది.. ప్రైవేట్ పాఠశాలలకు అక్రమ అనుమతులు, పాఠశాలల నిర్వహణపై, పలు ప్రైవేట్ స్కూల్లపై ఆర్టీఐ కార్యకర్త మధుబాబు గతంలో పలు పిటిషన్‌లు వేశారు.. దీంతో ఓ కార్పొరేటర్‌తో పాటు, ఓ రాజకీయ నాయకుని, సహాయంతో ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ సభ్యులు, మధుబాబుపై "మర్డర్ స్కెచ్" వేసి సుపారి ఇచ్చారని, కేసు మాత్రం తనపై మాత్రమే పెట్టారని నిందితుడు బాలరాజు ఆరోపించారు.. సుపారి సూత్రదారులపై ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయలేదని రాష్ట్ర గవర్నర్‌కి సోమవారం ఫిర్యాదు చేశాడు..

### ప్రోత్సహించిన వారి పేర్లు ఏవి..?: నిందితుడు బాలరాజు..

అయితే 2017 లో ఆర్టీఐ కార్యకర్త మధుబాబుపై రౌడీ షీటర్ బాలరాజు కత్తితో దాడికి పాల్పడి పారిపోయాడు.. తీవ్రంగా గాయపడిన ఆర్టీఐ కార్యకర్త మధుబాబును స్థానికులు, పోలీసుల సహాయంతో హాస్పిటల్‌కి తరలించారు.. ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.. అప్పట్లో ఈ కేసుని. సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. బాలరాజుపై అటెంప్ట్ మర్డర్ కేసుతో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఆ కేసులో ప్రధాన నిందితుడుగా బాలరాజు ఉన్నప్పటికీ..! తనను ప్రోత్సహించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలని, వారి నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని, బాలరాజు గవర్నర్ ఫిర్యాదులో కోరాడు.. సోమవారం రాష్ట్ర గవర్నర్ సెక్రటరీకీ ఫిర్యాదులో వారి పేర్లని పేర్కొన్నాడు..

## ఏపీ ప్రభుత్వ వాహనంలో హీరోయిన్ నిధి అగర్వాల్.. అసలేం జరిగిందంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీ ప్రభుత్వ వాహనంలో హీరోయిన్ నిధి అగర్వాల్ చక్కర్లు కొట్టారంటూ ఓ వార్త సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా నెట్టింట వైరల్ గా మారింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందంటూ ఈ వీడియోను షేర్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నాయి ప్రతిపక్ష వైసీపీ వర్గాలు. అంతే కాకుండా.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేస్తూ విమర్శలు సంధిస్తోంది వైసీపీ. తన సినిమాలో హీరోయిన్ గా నటించిన నిధి అగర్వాల్ కోసం పవన్ కళ్యాణ్ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు వైసీపీ శ్రేణులు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తలపై స్పందించారు హీరోయిన్ నిధి అగర్వాల్. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదంటూ కొట్టిపడేసారు నిధి అగర్వాల్. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ నోట్ రిలీజ్ చేశారు నిధి అగర్వాల్. తాను ఇటీవల ఓ స్టోర్ లాంచింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్నానని.. అప్పుడు లోకల్ ఆర్గనైజర్లే తనకు ట్రాన్స్ పోర్టేషన్ ఏర్పాటు చేశారని అన్నారు నిధి అగర్వాల్. అది ఏపీ ప్రభుత్వానికి సంబంధించిన వెహికల్ అయ్యుండచ్చు కానీ.. ఆ వాహనాన్ని తనకు కేటాయించాలని తాను అడగలేదని స్పష్టం చేశారు నిధి అగర్వాల్. సదాసరు ఈవెంట్ ఆర్గనైజర్లే తనకు వాహనాన్ని కేటాయించారని.. సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లుగా ప్రభుత్వ అధికారులు తనకు వెహికల్ పంపలేదని అన్నారు.

## మైనర్ బాలికను మూడో పెళ్లి చేసుకున్న కానిస్టేబుల్... విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ

- సూర్యాపేట జిల్లా నడిగూడెం పీఎస్ లో పని చేస్తున్న కృష్ణంరాజు
- వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం
- పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసేందుకు సిద్ధమైన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు వ్యవహారంపై సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ విచారణకు ఆదేశించారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం పీఎస్ లో పని చేస్తున్న కృష్ణంరాజు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని... గత ఏడాది సూర్యాపేట మండలానికి చెందిన మైనర్ బాలికతో మూడో వివాహం జరిగినట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ప్రస్తుతం సదరు బాలిక సూర్యాపేట పట్టణ పరిధిలో ఉంటోంది. కానిస్టేబుల్ కృష్ణంరాజుపై విచారణ అధికారిగా సీఐ రామకృష్ణారెడ్డిని ఎస్పీ నియమించారు. మరోవైపు గతంలో తిరుమలగిరి పీఎస్ లో పని చేసే సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలతో ఆయనను సస్పెండ్ చేశారు. ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్ లో డిప్యుటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారు. మైనర్ ను వివాహం చేసుకోవడంతో ఇతనిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం.

# జగిత్యాల ప్రజావాణిలో అమానవీయ ఘటన.. ఫిర్యాదు చేసిన దివ్యాంగుడిని బయటికి నెట్టేశారు



**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది.. ఫిర్యాదు ఇచ్చేందుకు వచ్చిన దివ్యాంగుడిని ఘోరంగా అవమానించి బయటికి పంపించారు. ఇంటి సమస్య విషయంలో దివ్యాంగుడు పలుమార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాకపోవడంతో మరోసారి ఫిర్యాదుచేసేందుకు ప్రజావాణికి వచ్చారు. ఈ ఘటన సోమవారం(ఆగస్టు 11) జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన దివ్యాంగుడు మగ్రిపల్లి రాజ గంగారాం తన ఇంటి స్థలంలో అక్రమంగా గోడ నిర్మిస్తున్నారని ఆవేదనతో చెందాడు. ఈ సమస్య పరిష్కారం కోసం అతను గత వారం రోజులుగా ప్రయత్నిస్తున్నాడు.

ఆగస్టు 4న గంగారాం ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ముందు నిరసన చేశాడు. స్పందిచిన కలెక్టర్ సత్యప్రసాద్ సహాయక అధికారులను ఘటనా స్థలానికి పంపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అయితే అధికారులు ఆ సమస్యను పట్టించుకోకపోవడంతో గంగారాం మళ్లీ నిరాశగా వెనక్కి వెళ్లాడు. సమస్య పరిష్కారం కాకపోవడంతో అతను మళ్లీ ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు వచ్చాడు.

**ఘోర అవమానం**

సోమవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో గంగారాం తన వీల్‌చైర్‌లో అదనపు కలెక్టర్ ముందు తన సమస్యను వివరిస్తుండగా కలెక్టరేట్ సిబ్బంది అతన్ని బయటకు నెట్టేశారు. తాగి వచ్చాడని అతని వీల్‌చైర్‌తో సహా బయటకు పంపించారు. ఈ ఘోర అవమానం కలెక్టర్ సత్యప్రసాద్ సమక్షంలోనే జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి.

**ప్రజల ఆగ్రహం**

ఈ ఘటన సోషల్ మీడియాలో, స్థానికంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రజావాణి కార్యక్రమం సరిగా జరగడం లేదని అధికారులు దివ్యాంగులను కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనతో అధికారుల నిర్లక్ష్యం, బాధితులకు అవమానం అనే అంశాలు తెరమీదికి వచ్చాయి. సమస్యను పరిష్కరించకుండా, బాధితుడిని అవమానించడం పట్ల కలెక్టర్ కార్యాలయం తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది.

# జూలైలో 81% పెరిగిన మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు.. ఆ రెండింటిలోకే ఇన్వెస్టర్ల డబ్బు..




**హైదరాబాద్ పెన్ పవర్:**మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు రోజురోజుకూ బాగా పాపులర్ అవుతున్నాయి. దీనికి కారణం నిపుణులు డబ్బును మేనేజ్ చేయటంతో పాటు తక్కువ మొత్తాల్లో కూడా పెట్టుబడులను స్టార్ట్ చేసేందుకు వీలుండటమే. ఈక్విటీ పెట్టుబడుల కంటే వీటి అన్వేషణకు తక్కువ సమయం కేటాయించాల్సి రావటం కూడా మధ్యతరగతి ప్రజలకు చేరువయ్యాయి మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు. జూలై నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ లోకి పెట్టుబడులు అంతకు జూన్ మాసం కంటే 81 శాతం పెరిగి రికార్డ్ సృష్టించాయి. దీంతో జూలైలో ఇన్వెస్టర్లు రూ.42వేల 702 కోట్లు ఈక్విటీ స్కీమ్స్ లో ఇన్వెస్ట్ చేసినట్లు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా వెల్లడించింది. మొత్తంగా జూలై నెలలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు దేశంలో రూ.లక్ష 80వేల కోట్లకు చేరినట్లు వెల్లడైంది. ఇది జూన్ మాసంలో కేవలం 49వేల కోట్లుగా మాత్రమే ఉంది. ప్రధానంగా ఈక్విటీ స్కీమ్స్, సెక్టోరల్ స్కీమ్స్, థీమ్యాటిక్ ఫండ్స్ అధిక పెట్టుబడులను చూశాయి. ఇందులో ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ కూడా రూ.7వేల 654 కోట్లను పొందాయి. ఈక్విటీ ఫండ్స్ చూస్తే స్మాల్ క్యాప్ ఫండ్స్ లోకి పెట్టుబడులు జూన్ కంటే 61 శాతం పెరిగి జూలైలో రూ.6వేల 484 కోట్ల ఇన్ ఫ్లోస్ చూశాయి. ఇదే క్రమంలో మిడ్ క్యాప్ ఫండ్స్ రెండవ స్థానంలో నెల ప్రాతిపధికన 38 శాతం పెట్టుబడుల పెరుగుదలను చూశాయి. ఇకపోతే టాక్స్ సేవింగ్ ఈఎల్ఎస్ఎస్ స్కీమ్స్ మాత్రం అమ్మకాల జోరును చూశాయి.

ప్రధానంగా భారతీయ రిటైల్ పెట్టుబడిదారుల నుంచి ఈక్విటీ స్కీమ్స్ అధిక పెట్టుబడులను చూస్తున్నట్లు మోతీలాల్ ఓస్వాల్ ఏఎంసీ సీఈవో అఖిల్ చతుర్వేదీ చెప్పారు. ఇది దీర్ఘకాలంలో మార్కెట్లకు శుభసూచకమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే క్రమంలో డెట్ ఫండ్స్ కి కూడా ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ పెరుగుతున్నట్లు గమనించబడింది. ఇక చివరిగా హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్ నెలవారీ 10 శాతం తగ్గుదలను చూసినట్లు డేటా చెబుతోంది.

# 50 రోజుల్లో మహిళల వన్డే వరల్డ్ కప్.. ఈ సారి కప్ మిస్ అవ్వదంటున్న కెప్టెన్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 కు భారత్ వేదికగా జరగనుంది. ఈ టోర్నీ 2025, సెప్టెంబర్ 30 నుంచి 2025 నవంబర్ 2 వరకు భారత్, శ్రీలంకలోని ఐదు వేదికలలో హైబ్రిడ్ మోడ్?లో జరగనున్నట్లు ఐసీసీ వెల్లడించింది. మహిళల వన్డే వరల్డ్ కప్ తేదీలు, వేదికలతో పాటు పూర్తి షెడ్యూల్ ను ఐసీసీ ప్రకటించిన సంగతి తెలిసిందే. వరల్డ్ కప్ కు మరో 50 రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ సందర్భంగా '50 డేస్ టు గో' అనే స్పెషల్ ఈవెంట్ ను బీసీసీఐ ఏర్పాటు చేసింది.

సోమవారం (ఆగస్టు 11) ముంబైలో జరిగిన ప్యానెల్ చర్చలో మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, భారత మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్.. ప్రస్తుత టీమిండియా మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్టార్ బ్యాటర్లు కెప్టెన్ స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా, ఐసీసీ అధ్యక్షుడు జైషా, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వరల్డ్ కప్ 2025 గురించి మాట్లాడారు. "మహిళల ప్రపంచ కప్ కు ఇంకా 50 రోజులు మిగిలి ఉండగా ఈ రోజు అద్భుతమైన వేడుక నిర్వహించాము. ఈ టోర్నీ ఇప్పటివరకు జరగని అతిపెద్ద మహిళా క్రికెట్ ఈవెంట్ అవుతుంది. టోర్నమెంట్ ప్రారంభానికి ఇంకా 50 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో సన్నాహాలు బాగా జరుగుతున్నాయి. ఈ ఛాలెంజ్ కు సిద్ధమవుతున్న అన్ని జట్లకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇండియా, శ్రీలంక జట్లకు మరపురాని అనుభవం ఇస్తుందని నేను విశ్వసిస్తున్నాను" అని షా ఐసీసీ ప్రకటనలో తెలిపారు.

మహిళా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "ఆస్ట్రేలియాతో ఆడటం ఎల్లప్పుడూ సవాలుతో కూడుకున్నది. వరల్డ్ కప్ కు ముందు ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే సిరీస్ మాకు చాలా ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ప్రాక్టీస్ లో జట్టు ఎంతగానో కృషి చేస్తోంది. భారతీయులందరూ ఎదురుచూస్తున్న కలను నెరవేరుస్తాం. వరల్డ్ కప్ గెలవలేమనే అడ్డంకిని బ్రేక్ చేయాలనుకుంటున్నాం. ప్రపంచ కప్ టోర్నీలో ఎప్పుడూ ప్రత్యేకమైనవి. నేను యువీ భయ్యా (యువరాజ్ సింగ్) ని చూసినప్పుడల్లా నాకు చాలా ప్రేరణనిస్తుంది" అని హర్మన్ ఈ ఏ ఈవెంట్ లో చెప్పుకొచ్చింది. మొత్తం ఎనిమిది జట్లు పాల్గొనే ఈ టోర్నీ 2025, సెప్టెంబర్ 30 నుంచి 2025 నవంబర్ 2 వరకు భారత్, శ్రీలంకలోని ఐదు వేదికలలో హైబ్రిడ్ మోడ్?లో జరగనున్నట్లు ఐసీసీ వెల్లడించింది. భారత్?లోని బెంగళూరు, గౌహతి, ఇండోర్, విశాఖపట్నం స్టేడియాల్లో మ్యాచులు జరగనున్నాయి. పాకిస్తాన్ తమ మ్యాచ్‌లను శ్రీలంక కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆడనుంది. భద్రతా కారణాల దృష్ట్యా పాక్ వెళ్లేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో టోర్నీని హైబ్రిడ్ మోడ్?లో నిర్వహించి.. భారత్ ఆడే మ్యాచులను దుబాయ్ వేదికగా నిర్వహించారు.

సెప్టెంబర్ 30న ఆతిథ్య భారత్.. శ్రీలంకతో టోర్నీ తొలి మ్యాచ్ లో తలపడుతుంది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత రోజు అక్టోబర్ 1 న డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఇండోర్‌లోని హోల్కర్ క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ కు ఆతిథ్యమిస్తుంది. అందరూ ఎదురు చూసే భారత్, పాకిస్థాన్ మ్యాచ్ కొలంబో వేదికగా అక్టోబర్ 5 న మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది.రౌండ్-రాబిన్ దశ అక్టోబర్ 26 వరకు జరుగుతుంది. సెమీఫైనల్స్ అక్టోబర్ 29,30 తేదీలలో జరగనున్నాయి. నవంబర్ 2న జరిగే ఫైనల్ తో టోర్నీ ముగుస్తుంది. రౌండ్-రాబిన్ లో అగ్రస్థానంలో నిలిచిన నాలుగు జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. మొదటి స్థానంలో నిలిచిన జట్టు నాలుగో స్థానంలో నిలిచిన జట్టుతో.. రెండో స్థానంలో నిలిచిన జట్టు మూడో స్థానంలో నిలిచిన జట్టుతో సెమీ ఫైనల్ ఆడతాయి.

# పాక్‌కు చెమటలు పట్టించిందిలా..



**హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ పెన్ పవర్:**భారత వాయుసేన విడుదల చేసిన ఒక శక్తివంతమైన వీడియో ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భారత సైన్యం, ముఖ్యంగా వాయుసేన పాకిస్థాన్‌కు ఎప్పటికప్పుడు గట్టి బుద్ధి చెప్పిన వీరోచిత గాధలను ఈ 6 నిమిషాల వీడియోలో చూపించారు. 1971 యుద్ధం నుండి ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ వరకు, ప్రతి సందర్భంలోనూ పాక్ పరువు తీసి భారత్ తన సాహసాన్ని చాటుకున్న తీరును ఈ వీడియోలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ వీడియోలో 1971 యుద్ధంలో పాక్‌పై భారత్ సాధించిన ఘనవిజయం, కార్గిల్ యుద్ధంలో మన వాయుసేన పోషించిన కీలక పాత్ర, 2019 పుల్వామా దాడికి ప్రతీకారంగా చేసిన మెరుపు దాడుల దృశ్యాలను పొందుపరిచారు. ఇవే కాకుండా ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తాలూకు దృశ్యాలను కూడా ఈ వీడియోలో చూపిస్తారు."ఆకాశంలో చీకటి కమ్మినప్పుడు... భూమి లేదా సముద్రం నుంచి ముప్పు వచ్చినప్పుడు... ఒక శక్తి నిర్భయంగా ఎదిరిస్తుంది. అదే భారత వాయుసేన" అంటూ వీడియోలో వినిపించిన వాయిస్ఓవర్ దేశభక్తిని రేకెత్తిస్తుంది. పహల్గాం దాడి అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశాలు, ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన క్షణాలను వీడియోలో చూపించారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని (%ూశీఖ%) జైషే మహ్మద్, లష్కరే తయిబా ఉగ్రవాద శిబిరాలపై మన యుద్ధ విమానాలు ఎలా విరుచుకుపడ్డాయో కూడా ఈ వీడియోలో చూపిస్తారు.ఆపరేషన్ సిందూర్ గురించి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ మాట్లాడుతూ, మే 7న జరిగిన ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఈ దాడుల్లో పాకిస్థాన్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలు, ఒక పెద్ద విమానాన్ని కూడాద

మన వాయుసేన కూల్చివేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ వీడియో ఇప్పుడు దేశ ప్రజల్లో గర్వాన్ని నింపుతోంది. నెటిజన్లు సోషల్ మీడియాలో "మన వాయుసేన పరాక్రమం గర్వకారణం", "పాక్‌కు ఎప్పటికప్పుడు పాఠం చెప్పే భారత్ జై" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇది కేవలం వీడియో మాత్రమే కాదు, దేశ రక్షణ కోసం మన సైనికులు చేస్తున్న పోరాటాలకు నిలువుటద్దం. మన సైనికుల త్యాగాలను, ధైర్యసాహసాలను గుర్తుచేసుకుంటూ, వారిని అభినందించడం మనందరి బాధ్యత.

# హైదరాబాద్ లో మళ్లీ మొదలయిన వర్షం.. అవసరమైతే తప్ప బయటకు రాకండి




**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో మరికాసేపట్లో భారీ వర్షం కురియనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వర్షం మొదలయింది. కుండపోత వర్షం కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆఫీసులకు వెళ్లిన వారు వర్షం తగ్గిన వెంటనే బయలుదేరకుండా తగ్గిన కొద్దిసేపటి తర్వాత ఇళ్లకు బయలుదేరితే ట్రాఫిక్ లో చిక్కుకోకుండా ఉంటారని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి తిరిగి మేఘాలు కమ్ముకుండటంతో ఆఫీసులకు వెళ్లిన వారు తిరిగి ఇళ్లకు సురక్షితంగా చేరుకునేందుకు వీలయిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే సొంత వాహనాలను తీసుకు రాకుండా ప్రజా రవాణా వ్యవస్థ వంటి వాటినే ఆశ్రయించడం మేలని సూచించింది.

**సాయంత్రం వేళలోనే...**

హైదరాబాద్ లో గత కొన్ని రోజులుగా సాయంత్రం వేళల్లో కుండపోత వర్షం కురుస్తుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక ప్రాంతాలు జలమయమవుతున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ నీటమునిగాయి. ఇళ్లలో వస్తువులన్నీ వర్షపు నీటికి తడిసిపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నిన్న లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వచ్చారు. అయితే నేడు కూడా భారీ వర్ష సూచన రావడంతోహైదరాబాద్ మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు. జీహెచ్ఎంసీతో పాటు హైడ్రా, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

**రహదారులపైకి నీళ్లు...**

సోమవారం కావడంతో రహదారులపైన వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయే అవకాశముంది. అదే సమయంలో రహదారులపైకి మోకాలులోతు నీళ్లు కూడా ప్రవహించే అవకాశముండటంతో విద్యుత్తు స్థంభాల వద్ద, మ్యాన్ హోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ఆల్వాల్, మల్కాజ్ గిరి, దిల్ సుఖ్ నగర్, ఉప్పల్, ఎల్బీనగర్, వనస్థలిపురం, సరూర్ నగర్, హయత్ నగర్, మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం అయితే చాలు వర్షం మొదలు అవుతుండటంతో ప్రజలు ఐదు గంటలు దాటితే రోడ్డుపైకి వచ్చేందుకు భయపడిపోతున్నారు. ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారుల సూచించారు.

# ఈ సీనియర్ నేతకు ఏమయింది? ఎందుకంత సైలెన్స్

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత కొందరు కీలక నేతలు మౌనంగా ఉండటం పార్టీలో చర్చనీయాంశమైంది. మంత్రివర్గ విస్తరణ జరిగిన తర్వాత అందరూ సైలెంట్ గా మారిపోయారు. అందులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులోనూ కీలకమైన నేతలు సైలెంట్ గా ఉండటం పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తమకు ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని భావించిన ఆ నేతలు చివరకు ఛాన్స్ దక్కకపోవడంతో వారంతా నిరాశా నిస్పృహలోనే ఉన్నారని అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మినహా మరే సందర్భంలో వీరు పెద్దగా కనిపించడం లేదు. అలాగే విపక్షాలు చేసే విమర్శలకు సయితం కౌంటర్లు ఇవ్వడం లేదు.




**ఎన్నికలకు ముందు...**

అందులోనూ ముఖ్యంగా మాజీ మంత్రి ఎన్. అమర్ నాథ్ రెడ్డి అస్సలు కనిపించడమే మానేశారు. ఎన్నికలకు ముందు జోరుగా, హుషారుగా కనిపించిన అమర్ నాథ్ రెడ్డి చివరకు సైలెంట్ గా మారారు. 1996లో పుంగనూరు నియోజకవర్గంకి జరిగిన ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. యన 1999లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలై, 2004లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆయన డీసీసీబీ ఛైర్మన్‌గా, టీడీపీ పార్టీలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడిగా, చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచారు.

**వైసీపీ నుంచి టీడీపీకి చేరి...**

ఎన్. అమర్ నాథ్ రెడ్డి రాష్ట్ర విభజన అనంతరం 2012లో టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు.తర్వాత జూన్ 2016లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విడి టీడీపీలో చేరాడు. ఎన్. అమర్ నాథ్ రెడ్డి 2017లో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణలో భాగంగా 2 ఏప్రిల్ 2017న పరిశ్రమలు, ఆహార శుద్ధి, అగ్రి బిజినెస్, కామర్స్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రిగా భాధ్యతలు చేపట్టారు. 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్. వెంకట గౌడ చేతిలో ఓడిపోయారు. 2024లో ఎన్నికల్లో తిరిగి టీడీపీ నుంచి విజయం సాధించారు.

**ఎలా చూసినా...?**

సామాజికవర్గం పరంగా చూసినా, పార్టీలో ఎన్. అమర్ నాథ్ రెడ్డి కి ఉన్న ట్రాక్ రికార్డును చూసిన తర్వాత ఆయనకే కాదు.. టీడీపీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి గ్యారంటీ అని ఎవరైనా అనుకుంటారు. అందులోనూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి మృతి చెందడంతో రెడ్డి సామాజికవర్గం కోటాలోనూ, సీనియారిటీలోనూ తనకే మంత్రి పదవి దక్కుతుందని ఎన్. అమర్ నాథ్ రెడ్డి ఆశించారు. కానీ కూటమి ప్రభుత్వం కేబినెట్ లో ఆయనకు చోటు దక్కకపోవడంతో ఒకింత అసంతృప్తికి గురయ్యారు. అందుకేనేమో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న తనకు చోటు దక్కకపోవడంపై ఆయన ఒకింత అసహనం కూడా తన అనుచరుల వద్ద వ్యక్తం చేసినట్లు సమాచారం. మొత్తం మీద ఎన్. అమర్ నాథ్ రెడ్డి సైలెన్స్ మాత్రం పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

# నీట మునుగుతున్న నగరం ... బెంగళూరుతో పోటీ పడుతుందిగా?




హైదరాబాద్ నగరం బెంగళూరు నగరానికి ఏ మాత్రం తీసిపోవడం లేదు. ఇన్నాళ్లు బెంగళూరును చూసి నవ్వుకున్నవాళ్లు నేడు హైదరాబాద్ ను చూసి ఏడుపు లంకించుకునే పరిస్థితి వచ్చింది. కొద్ది రోజులు ఆగితే బెంగళూరును మించి పోతుంది.. ఐటీలో కాదండోయ్... వర్షం కురిస్తే నగరం మునిగిపోవడంలో హైదరాబాద్ బెంగళూరును మించిపోయేలా కనిపిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి మొత్తుకుంటూనే ఉన్నారు. మూసీ నది ప్రక్షాళన జరపాలన్నారు. నాలాలు, చెరువుల ఆక్రమణలను తొలగించేందుకు హైడ్రాను కూడా ఏర్పాటు చేశారు. కానీ ఆక్రమణలు తొలగించాలంటే రాజకీయ జోక్యం మితిమీరిపోయింది. ఆక్రమణలు తొలగిస్తామంటే విమర్శలు, సవాళ్లను పాలకులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

**ఎన్నడూ లేని విధంగా...**

గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ చినుకు పడితే వణికిపోతుంది. నగరం మొత్తం నీటిమయంగా మారుతోంది. దీనికి ప్రధాన కారణం ఆక్రమణలే. నిజాం కాలం నాటి నాలాల నిర్మాణాలు. హైడ్రా అధికారులు అప్పటికీ కొన్ని చోట్ల ఆక్రమణలను తొలగించినప్పటికీ మళ్లీ రాజకీయ జోక్యంతో షరా మొదలయింది. హైదరాబాద్ నగరంలో దాదాపు 90 శాతం మునిగిపోతుందంటే ఎవరు కారణమో వేరే చెప్పాల్సిన పనిలేదు. అనేక చోట్ల ముంపు కాలనీలను అధికారులు గుర్తించారు. అక్కడ ఏమేం చర్యలు తీసుకోవాలో నిర్ణయించినప్పటికీ అది ఏ మేరకు ఫలితం సాధిస్తాయన్నది మాత్రం చెప్పలేం. ఎందుకంటే నాలాల్లో వ్యర్థపదార్థాలతో పాటు ప్లాస్టిక్ వస్తువులు కూడా ఉండిపోయి నీరు వెళ్లకుండా అడ్డుపడుతున్నాయి.

**బయటకు వెళ్లాలంటే...**

ఇక ఐటీ ఉద్యోగులు భారీ వర్షానికి ఆఫీసులకు వెళ్లాలంటే భయపడిపోతున్నారు. ప్రజా రవాణా వ్యవస్థ కూడా ఆశించినంతగా అందుబాటులో లేదు. బస్సులు, క్యాబ్ లు ఎక్కినా ఎటువంటి ప్రయోజనం లేదు. ఒకే ఒక ప్రత్యామ్నాయం మెట్రో. మెట్రో ప్రయాణమంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఒక సమయం లేకుండా, వారం లేకుండా రైళ్లన్నీ కిక్కిరిసి నడుస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్ లో హైదరాబాద్ లో జీవనం మరింత నరకం కానుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. పాలకుల ఆలోచనలకు, అమలు చేసే కార్యక్రమాలకు అడ్డుతగలకుండా విపక్షాలు మద్దతిస్తే కొంత వరకూ హైదరాబాద్ తేరుకునే అవకాశాలున్నాయి. అలాగే రాజకీయం కంటిన్యూ అయితే మాత్రం నగరం బాగుపడే అవకాశాలు లేవన్నది మాత్రం సుస్పష్టం.

# ఐదు రోజులు భారీ వర్షాలు.. రెండు వర్షాల్లో తప్పవు తిప్పలు




ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హై అలెర్ట్ ను భారత వాతావరణ శాఖ ప్రకటించింది. మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.కుండ పోత వర్షం కొన్ని జిల్లాల్లో కురిసే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను రక్షించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపింది. దీంతో పాటు బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఏపీకి భారత వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ ను జారీ చేసింది. అవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదని, ప్రయాణాలను మానుకోవాలని కూడా అధికారులు తెలిపారు. ఇప్పటికే కొన్ని రోజుల నుంచి భారీ వర్షాలు రెండు తెలుగు రాష్ట్రాలను ముంచెత్తుతున్నాయి.

**ఏపీకి ఎల్లో అలెర్ట్...**


ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. అలాగే తిరుపతి, కడప, అన్నమయ్య, కడప, నంద్యాల జిల్లాలకు కూడా వర్ష సూచన చేసింది. ఆంధ్రప్రదేశ్ లో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. రాయలసీమలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని చెప్పింది. ఈనెల 13న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని చెప్పింది. ఉత్తర అంతర కర్ణాటక మరియు దాని పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 4.5 %d% 5.8 కి.మీ మధ్య ఎత్తులో విస్తరించి కొనసాగుతున్నదని తెలిపింది.

**తెలంగాణలో వారం రోజులు...**

ఈశాన్య బంగాళాఖాతం వరకు కొనసాగుతోన్న ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వారం రోజుల పాటు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలోని 11 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్,కామారెడ్డి జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో పాటు కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. ఈ నెల 17వ తేదీ వరకూ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.

# ప్రేమించలేదని.. విద్యార్థినిని నడిరోడ్డుపై కాల్చి చంపిన టీచర్

హైదరాబాద్ పెన్ పవర్:బీహార్‌లో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడు తన ప్రేమను నిరాకరించిందనే కోపంతో 19 ఏళ్ల విద్యార్థినిని తుపాకీతో కాల్చి చంపాడు. ఈ కిరాతక ఘటన బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో సోమవారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ప్రజాగ్రహం కట్టలు తెంచుకోవడంతో స్థానికులు ఓ ప్రైవేట్ పాఠశాలకు నిప్పు పెట్టారు.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పర్సా పంచాయతీకి చెందిన వినయ్ కుమార్ కుమార్తె గుడియా కుమారి (19), బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) పరీక్షలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో సోమవారం బహేరి బ్లాక్‌లోని కోచింగ్ సెంటర్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా శివాజీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొథియాన్ గ్రామం వద్ద ఈ దారుణం జరిగింది. నలందా జిల్లాకు చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్, గుడియాను కొంతకాలంగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నాడు. ఆమె దీనికి అంగీకరించకపోవడంతో పథకం ప్రకారం దాడికి పాల్పడ్డాడు.

కోచింగ్ నుంచి వస్తున్న గుడియాను అడ్డగించి, తుపాకీతో కాల్చడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచింది. నేరం చేసిన వెంటనే నిందితుడు ఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. నిందితుడు పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలకు నిప్పు పెట్టారు. అనంతరం సింఘియా–బహేరి–దర్భంగా ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని, ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

గతంలోనే నిందితుడు తమ కుమార్తెను బెదిరించాడని, ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని వారు కన్నీరుమున్నీరయ్యారు. ఘటనా స్థలానికి చేరుకున్న రోసెరా డీఎస్పీ, ఇతర పోలీసు అధికారులు ఆందోళనకారులను శాంతింపజేశారు. "మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించాం. మృతురాలి కుటుంబం నుంచి ఫిర్యాదు అందగానే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాం. ప్రాథమిక విచారణలో ఇది ఏకపక్ష ప్రేమ వ్యవహారమేనని తేలింది. పరారీలో ఉన్న నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టాం. త్వరలోనే అతడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తాం" అని రోసెరా రేంజ్ ఎస్డీపీఓ తెలిపారు.

# సింగపూర్‌ను తాకిన 'కూలీ' మేనియా.. ఉద్యోగులకు పెయిడ్ హాలిడే ప్రకటించిన కంపెనీ

హైదరాబాద్ పెన్ పవర్:సూపర్‌స్టార్ రజినీకాంత్ సినిమా వస్తోందంటే అభిమానుల సంబరాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ క్రేజ్ ఇప్పుడు దేశ సరిహద్దులు దాటింది. రజినీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ' కోసం సింగపూర్‌లోని ఓ సంస్థ తమ ఉద్యోగులకు ఏకంగా వేతనంతో కూడిన సెలవు ప్రకటించడం ఇప్పుడు సంచలనంగా మారింది.

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న నివేదికల ప్రకారం, సింగపూర్‌కు చెందిన ఒక సంస్థ తమ కంపెనీలో పనిచేస్తున్న తమిళ ఉద్యోగులకు 'కూలీ' సినిమా చూసేందుకు ప్రత్యేకంగా పెయిడ్ హాలిడే ఇచ్చింది. అంతేకాకుండా, సినిమా విడుదలయ్యే తొలిరోజే ఫస్ట్ షో టికెట్లు, తినుబండారాల ఖర్చుల కోసం 30 సింగపూర్ డాలర్లు కూడా అందిస్తామని ప్రకటించింది. దీనిని తమ "ఉద్యోగుల సంక్షేమం, ఒత్తిడి నిర్వహణలో భాగమైన కార్యక్రమం"గా ఆ సంస్థ పేర్కొన్నట్లుగా ఉన్న ఓ నోటీసు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వార్తతో ఇండియాలోని రజినీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై మొదటి నుంచే అంచనాలు ఆకాశాన్ని అంటాయి. రజినీకాంత్‌తో పాటు టాలీవుడ్ కింగ్ నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్, సత్యరాజ్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటిస్తుండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. ఇటీవల విడుదలైన ట్రైలర్, అనిరుధ్ సంగీతం సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. ఇప్పటికే ఈ చిత్రం తమిళ సినిమా చరిత్రలోనే అత్యధిక ధరకు ఓవర్సీస్ హక్కులు అమ్ముడై రికార్డు సృష్టించింది. ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల్లో ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఇంతటి భారీ అంచనాల మధ్య సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సెన్సార్ బోర్డు) ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ జారీ చేయడం కొంతమంది అభిమానుల్లో ఆందోళనకు కారణమైంది. రజినీకాంత్ చిత్రాలకు కుటుంబ ప్రేక్షకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో వస్తారు. 'ఏ' సర్టిఫికెట్ కారణంగా వారు సినిమాకు దూరమయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదేమైనా, సినిమా విడుదలకు మరికొన్ని రోజులే మిగిలి ఉండటంతో 'కూలీ' ఫీవర్ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను ఉర్రూతలూగిస్తోంది.

# హైదరాబాదీలకు బిగ్ అలర్ట్: వచ్చే ఐదు రోజులు భారీ కాదు, అతి భారీ వర్షాలు.. ఇళ్ల నుంచి బయటికి రాకండి..

హైదరాబాద్ పెన్ పవర్:రానున్న నాలుగైదు రోజులపాటు హైదరాబాద్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ. ప్రస్తుతం కొనసాగుతున్న ఉపరిత ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయని.. సోమవారం, మంగళవారం ( ఆగస్టు 11, 12 ) భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ. బుధవారం ( ఆగస్టు 13 ) పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని... దీంతో 13వ తేదీ నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 13, 14 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 14వ తేదీ ఒకటి రెండు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఇదిలా ఉండగా.. ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఇవాళ, రేపు హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగతా అన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఈ క్రమంలో మంగళవారం ( ఆగస్టు 12 ) 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 13, 14 తేదీల్లో హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ. వచ్చే నాలుగైదు రోజులు భారీ అతి భారీ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న క్రమంలో జిల్లా యంత్రాంగం తో పాటు హైదరాబాద్ అధికారులను అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది వాతావరణ శాఖ.అక్కడక్కడ భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళద్దని సూచించింది.ఇప్పటికే జీహెచ్ఎంసి హైడ్రా మాన్సూన్ డిఆర్ఎఫ్, పోలీస్, ట్రాఫిక్ కి ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. ముప్పు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, మూసి పరవాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది.

# కొండా సురేఖ ఇంటి ముందు ఉద్రిక్తత



హైదరాబాద్ పెన్ పవర్:హన్మకొండలోని మంత్రి కొండా సురేఖ ఇంటి ముందు మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన చేపట్టారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తూ వారు నిరసనకు దిగారు. అక్షయపాత్రకు మధ్యాహ్న భోజన పథకాన్ని కేటాయించే ప్రతిపాదనను విరమించుకోవాలని నినాదాలు చేశారు. ఈ నిర్ణయం కారణంగా మధ్యాహ్న భోజన పథకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి తీరని నష్టం జరుగుతుందని చెప్పారు.

ఈ ప్రతిపాదనను విరమించుకోకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే 8 నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. సురేఖ ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకుని, చెదరగొట్టారు.

# డ్రైనేజీలో పడిపోయిన ఫుడ్ డెలివరీ బాయ్..

**భారీ వర్షంలో ఫుడ్ డెలివరీకి వెళ్లిన యువకుడు**

**వరద నీటిలో వెళుతూ అదుపుతప్పి పడిపోయిన వైనం**

**హైదరాబాద్లోని టీకేఆర్ కమాన్ వద్ద ఘటన**



హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ లో వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. వర్షాలకు నగర వీధులు నదీ ప్రవాహాలను తలపించేలా మారుతున్నాయి. శనివారం నాడు కురిసిన భారీ వర్షానికి వీధులు జలమయం అయ్యాయి. ఈ క్రమంలో నగరంలోని టీకేఆర్ కమాన్ సమీపంలో ఫుడ్ డెలివరీ చేసేందుకు వెళుతున్న ఓ యువకుడు బైక్ అదుపుతప్పడంతో డ్రైనేజీలో పడిపోయాడు.

బైక్, ఫుడ్ డెలివరీ బ్యాగ్ కూడా నాలాలో పడిపోయాయి. వెంటనే స్పందించిన స్థానికులు డెలివరీ బాయ్ ని, అతడి బైక్ ను బయటకు తీశారు. అయితే, బ్యాగ్, మొబైల్ ఫోన్ మాత్రం దొరకలేదు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## హైదరాబాదులో ఆకాశానికి ఇంటి ఫ్లాట్ ధరలు.. రేట్ల ర్యాలీకి అసలు కారణం NRIల డబ్బేనా..?




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో ప్రజల ఇక్కట్లు పెరిగిపోతున్నాయి. ముంబై, ఢిల్లీ, పూణే, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో రియల్ ఎస్టేట్ ప్రాపర్టీల రేట్లు రికార్డు స్థాయిలకు చేరుకోవటం ఆందోళనలు పెంచుతోంది. ప్రజల ఆదాయాల కంటే వేగంగా ఇవి పెరగటం సొంతి ఇల్లు అనేది కలల కోటగానే మిగిలిపోయేలా చేస్తోంది. తాజాగా ఒక వ్యక్తి తన రెడిట్ పోస్టులో గురుగ్రామ్ ప్రాంతంలో విపరీతంగా పెరిగిన రియల్టీ రేట్లతో పాటు భారతీయ నగరాల్లో రియల్ బూమ్ పై ఆందోళనలు వ్యక్తం చేశాడు. ప్రధానంగా విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు తిరిగి రావటం, వారి ఆదాయాన్ని ఇండియన్ రియల్ ఎస్టేట్ మార్కెట్లోకి ఇన్వెస్ట్ చేయటం దీనికి అసలు కారణం అంటూ తన పోస్టులో పేర్కొన్నాడు. ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ సంపాదిస్తున్న ఎన్ఆర్ఐలు అలాగే చాలా ఏళ్లుగా అమెరికాలో సంపాదించి డబ్బును దాచుకున్న వ్యక్తులు ఇండియన్ మెట్రో సిటీస్ లో పెట్టుబడి పెట్టడం ధరలు పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేశాడు. ప్రధానంగా అమెరికాలో వీసాల తిరస్కరణలు, టెక్ లేఆఫ్స్ వంటి కారణాలతో తిరిగి వచ్చేస్తున్న భారతీయులు తమ సేవింగ్స్ రియల్ ఎస్టేట్ లో పార్క్ చేస్తున్నారని రెడిట్ యూజర్ అన్నారు. దీంతో గురుగ్రాము, బెంగళూరు లాంటి నగరాల్లో స్థానిక ప్రజలకు కూడా కష్టాలు పెరిగాయని అన్నాడు. ఇక హైదరాబాద్ విషయానికి వస్తే ఇక్కడ జాబ్ మార్కెట్ తో పాటు రియల్ ఎస్టేట్ మార్కెట్ కూడా హీటెక్కుతోందని దీనికి కారణం యూఎస్ నుంచి రిటర్న్ వస్తున్న ఎన్ఆర్ఐ లని ఆరోపించాడు. చాలా మంది ఇక్కడ ఇంటి కొనుగోలుకోసం అమెరికాలో వీలైనన్ని రోజులు ఉండేందుకు చూస్తున్నట్లు చెప్పాడతను. ఇంటి ధరలు పెరుగుతున్నప్పటికీ ఇంటి అద్దెలు ఆ స్థాయిలో పెరగకపోయినా మధ్యతరగతి భరించలేని స్థాయిల్లోనే ప్రస్తుతం కొనసాగుతున్నాయన్నారు. పెద్ద నగరాల్లో రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, బిల్డర్లు అధిక ధరల నుంచి లాభంపొందుతున్నారని సామాన్యుల కలలను ఇవి చిదిమేస్తున్నాయని రెడిట్ యూజర్ ఆరోపించారు. ఇక పెద్ద కంపెనీల్లో లక్షల్లో వేతనాలు పొందుతున్న వ్యక్తుల కారణంగా గేటెడ్ కమ్యూనిటీలకు , లగ్జరీ నివాసాలకు డిమాండ్ పెరగటంతో తక్కువ బడ్జెట్ ఇళ్ల నిర్మాణం తగ్గిపోయింది. ఇక బెంగళూరు లాంటి నగరాల్లో గడచిన రెండేళ్లలో ఇంటి అద్దెలు దాదాపు డబుల్ అయ్యాయి. కనీసం రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల ప్యాకేజీ ఉంటేనే బెంగళూరు లాంటి నగరాల్లో బతకగలిగే పరిస్థితులు ఉన్నాయని నిపుణులు కూడా చెబుతున్నారు. మార్కెట్లో డిమాండ్ కి అనుగుణంగా సప్లై పెరగకపోతే ధరలు ఆకాశం నుంచి కిందికి రావని దీంతో ఒక జనరేషన్ మొత్తం సొంతింటి కలకు దూరం అయ్యే ప్రమాదం ఉందని రియల్టీ నిపుణులు చెబుతున్నారు.

# ఐసీఐసీఐ బాదుడు.. జోక్యం చేసుకోలేమన్న రిజర్వ్ బ్యాంక్




**హైదరాబాద్ పెన్ పవర్:** బ్యాంకు పొదుపు ఖాతాల్లో కనీస సగటు బ్యాలెన్స్ (మినిమమ్ బ్యాలెన్స్) పరిమితిని నిర్ణయించుకునే స్వేచ్ఛ పూర్తిగా ఆయా బ్యాంకులకే ఉంటుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. ఈ విషయం తమ నియంత్రణ పరిధిలోకి రాదని ఆయన తేల్చిచెప్పారు. దేశంలోని రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ, కొత్త ఖాతాదారులకు కనీస బ్యాలెన్స్ పరిమితిని భారీగా పెంచిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

సోమవారం గుజరాత్‌లో జరిగిన ఒక ఆర్థిక సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న సంజయ్ మల్హోత్రా, ఐసీఐసీఐ బ్యాంక్ కొత్త నిబంధనలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. "కనీస బ్యాలెన్స్‌ను ఎంత ఉంచాలనేది బ్యాంకుల విచక్షణకే వదిలేశాం. కొన్ని బ్యాంకులు ఈ పరిమితిని రూ.10,000గా నిర్ణయిస్తే, మరికొన్ని రూ.2,000గా ఉంచాయి. చాలా బ్యాంకులు ఈ నిబంధనను పూర్తిగా తొలగించాయి కూడా," అని ఆయన వివరించారు.

**ఐసీఐసీఐ కొత్త నిబంధనలు ఇవే**

ఐసీఐసీఐ బ్యాంక్ జారీ చేసిన కొత్త నిబంధనల ప్రకారం, ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారు భారీ మొత్తంలో కనీస సగటు బ్యాలెన్స్‌ను పాటించాల్సి ఉంటుంది.

మెట్రో, పట్టణ ప్రాంతాల కస్టమర్లు నెలకు సగటున రూ. 50,000 నిర్వహించాలి.


సెమీ-అర్బన్ (పట్టణాలకు సమీప ప్రాంతాలు) కస్టమర్లు రూ. 25,000 పాటించాలి.

గ్రామీణ ప్రాంతాల వారు రూ. 10,000 కనీస బ్యాలెన్స్ కలిగి ఉండాలి.

అయితే, పాత కస్టమర్లకు మునుపటి నిబంధనలే వర్తిస్తాయి. మెట్రో, పట్టణ ప్రాంతాల్లో రూ.10,000, గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో రూ.5,000గా పాత పరిమితులు కొనసాగుతాయి. కనీస బ్యాలెన్స్ పాటించని వారి నుంచి తగ్గిన మొత్తంలో 6% లేదా రూ. 500 (ఈ రెండింటిలో ఏది తక్కువైతే అది) జరిమానాగా వసూలు చేస్తారు. అంతేకాకుండా, నెలకు మూడుసార్లు మాత్రమే ఉచితంగా నగదు డిపాజిట్ చేయవచ్చని, ఆ తర్వాత ప్రతి లావాదేవీకి రూ.150 ఛార్జీ విధిస్తామని బ్యాంక్ ప్రకటించింది.దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2020లోనే కనీస బ్యాలెన్స్ నిబంధనను రద్దు చేసింది. చాలా ఇతర బ్యాంకులు కూడా రూ. 2,000 నుంచి రూ. 10,000 మధ్య తక్కువ పరిమితులనే కొనసాగిస్తుండగా, ఐసీఐసీఐ నిర్ణయం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంది.

# అదే పనిగా మొబైల్ చూస్తే పిల్లల్లో గుండె జబ్బులు!

- **డెన్మార్క్‌లో 1000 మందికిపైగా నిర్వహించిన అధ్యయనంలో సంచలన విషయాలు వెల్లడి**
- **అధిక స్క్రీన్ టైమ్, నిద్రలేమికి, గుండె సంబంధిత వ్యాధుల మధ్య లోతైన సంబంధం**
- **అధిక స్క్రీన్ టైమ్‌తో యుక్త వయసు వారిలో పెరిగే 'కార్డియోమెటబాలిక్' రిస్క్**



**హైదరాబాద్ పెన్ పవర్:** పిల్లలకు సెల్‌ఫోన్ దొరికితే చాలు ఈ లోకాన్ని మర్చిపోతారు. వారిని అలాగే వదిలేస్తే తిండీ తిప్పలు లేకుండా 24 గంటలూ దానికే అతుక్కుపోతారు. అయితే, ఇలా అధిక స్క్రీన్ టైమ్ పిల్లల గుండె ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని తాజా అధ్యయనం వెల్లడించింది. 'జర్నల్ ఆఫ్ ది అమెరికన్ హార్ట్ అసోసియేషన్'లో ప్రచురితమైన ఈ పరిశోధన, అధిక స్క్రీన్ టైమ్, నిద్రలేమి, గుండె సంబంధిత వ్యాధుల మధ్య లోతైన సంబంధం ఉందని వెల్లడించింది.

డెన్మార్క్‌లో 1,000 మందికి పైగా తల్లీ పిల్లలపై నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం.. రోజుకు కేవలం ఒక అదనపు గంట స్క్రీన్ టైమ్ పిల్లలు, యుక్తవయసు వారిలో 'కార్డియోమెటబాలిక్ రిస్క్'ను పెంచుతుంది. ఇది అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, ఇన్సులిన్ రెసిస్టెన్స్ వంటి సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా నిద్రపోయే ముందు స్క్రీన్‌లు వాడే పిల్లల్లో మెటబాలిక్ ఆరోగ్యం మరింత దెబ్బతింటుంది. స్క్రీన్‌ల నుంచి వచ్చే నీలి కాంతి సహజ నిద్ర హార్మోన్ అయిన మెలటోనిన్ ఉత్పత్తిని అడ్డుకుంటుందని, దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు పెరుగుతాయని పరిశోధన పేర్కొంది.పరిశోధకులు అధిక స్క్రీన్ టైమ్ ఉన్నవారి రక్తంలో ఒక ప్రత్యేకమైన 'మెటబాలిక్ సిగ్నేచర్'ను గుర్తించారు. ఇది అధిక ట్రైగ్లిసరైడ్స్ (రక్తంలో కొవ్వు), గుండె జబ్బులకు కారణమయ్యే ఇతర బయోమార్కర్లను సూచిస్తుంది. స్క్రీన్ టైమ్ ప్రభావం అబ్బాయిల్లో ఎక్కువగా ఉన్నట్టు ఈ అధ్యయనం వెల్లడించింది. ఎక్కువ స్క్రీన్ టైమ్ ఉన్న అబ్బాయిల్లో బీఎంఐ, కొవ్వు, కండరాల బరువు గణనీయంగా పెరిగాయి.